
దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)
డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన
ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2017-2018
శ్రీ హేమలంబ నామ సంవత్సర రాశీ ఫలితాలు
మీకు ఉచితంగా అందిస్తున్న వారు
www.oursubhakaryam.com


శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)


డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



# 2017-2018 శ్రీ హేమలంబ నామ ధనుర్ రాశి రాశి ఫలితాలు

**ఆదాయం: 11 రాజపూజ్యం : 07 వ్యయం : 05 అవమానం : 05**

మీ జన్మనక్షత్రం మూల 1,2,3,4పా॥ పూర్వాషాఢ 1,2,3,4 పా॥ ఉత్తరాషాఢ 1వ పా॥లలో ఒకటి అయిన మీది ధనుర్ రాశి అగును. మీ పేరులోని మొదటి అక్షరం "యే,యో,బా,బి,భూ,ధా,భా,ద,భే" అను అక్షరములలో ఒకటి అయినచో మీది ధనుర్ రాశి

శ్రీ హేమలంబ నామ సంవత్సరంలో ధనుర్‌రాశి వారు ప్రత్యేక ప్రయోజనాలను, లాభములను పొందలేరు. సంతాన సంబంధ చికాకులు, ధన వ్యయం. స్థిరాస్తి సంబంధ క్రయవిక్రయాలలో నష్టం బంధువర్గం సహాయ సహకారములు తీసుకొనవలెను. వారి వలన కార్యసిద్ధి. పై అధికారుల వలన ఇబ్బందులు. అధిక వ్యయము. ఆరోగ్య విషయాలు సామాన్యం. విద్యార్ధులు శ్రమించవలెను. విదేశీ నివాసం కొరకు ప్రయత్నించువారు విజయం సాధించును. వృత్తి వ్యాపారాదులకు మిశ్రమ ఫలితాలు. నూతన గృహం కోరిక నెరవేరును.

శ్రీ హేమలంబ నామ సంవత్సరంలో ధనుర్‌రాశి వారికి గురువు సంవత్సరం అంతా చక్కటి శుభ ఫలితాలను కలిగించును. ప్రభుత్వ ఉద్యోగం ఆశించు వారికి ప్రభుత్వ ఉద్యోగం, ధార్మిక మార్గంలో గురు లభ్యత, శిష్టాచారము, న్యాయబద్ధమైన ధనాదాయం కలుగచేయును.

శ్రీ హేమలంబ నామ సంవత్సరంలో ధనుర్‌రాశి వారికి శని మంచి ఫలితాలను ఇవ్వదు. ఏల్నాటి శని దశ ప్రభావం వలన అనేక ఇబ్బందులను కలిగించును. వ్యవహారపు చిక్కుల వలన బాధపడును. శత్రురోగ, ఆర్ధిక సమస్యలు హెచ్చుగా ఉండును. శని శాంతి అవసరం.

శ్రీ హేమలంబ నామ సంవత్సరంలో ధనుర్‌రాశి వారికి రాహువు 17-ఆగష్టు-2017 వరకూ అనుకూలమైన ఫలితాలను, తదుపరి చెడుఫలితాలను కలిగించును. కేతువు సంవత్సరం అంతా మంచి ఫలితాలను కలిగించును.

**ఏప్రిల్ 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో సామాన్య ఫలితాలు మిత్రుల వలన లాభం. ప్రధమ ద్వితీయ వారాలలో కుటుంబ సభ్యుల తిరుగుబాటు, ఘర్షణలు. తల్లిగారి ఆరోగ్య సమస్యల వలన ఆందోళన. మిత్ర సంబంధమైన సంతోషములు. స్పెక్యులేషన్ వలన నష్టం. తృతీయ వారం నుండి అధిక ధన వ్యయం. ఈ నెలలో 7,15,24,30 తేదీలు మంచివికావు.

**మే 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో నూతన కార్యములు విజయం పొందును. సంకల్ప సిద్ధి ఏర్పడును. సంతాన ప్రయత్నములకు మంచి అనుకూలమైన కాలం. 4,6,7 తేదీలలో ప్రయాణములు 19,20 తేదీలలో సౌఖ్యం. ప్రయత్న విజయములు, ఉద్యోగ ప్రయత్నములకు, ఉద్యోగ ఉన్నతి కొరకు చేయు ప్రయత్నములకు అనుకూలం. మాసాంతాంలో ఉద్యోగ జీవనంలో ప్రశంసలు, ధనాదాయంలో వృద్ధి. 13,15,26,27 తేదీలు మంచివి కావు.

**జూన్ 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో వారసత్వ సంబంధమైన వైరం వలన చికాకులు ఏర్పడు సూచన. వ్యాపారములు సామాన్యం. లాభములు ఆశించిన స్థాయి కంటే తక్కువగా ఉండును. స్త్రీ సంబంధమైన విషయాలలో చికాకులు స్త్రీ సంబంద ధన వ్యయం. వివాహ ప్రయత్నములలో

All rights reserved with www.oursubhakaryam.com
We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



ఆటంకములు. సోదర వర్గీయులతో మాట తగాదాలు. తృతీయ వారంలో జీవిత భాగస్వామికి అనారోగ్యం. 27 నుండి 30 తేదీల మధ్యలో గౌరవ హాని.

**జూలై 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసం అంత మంచిదికాదు. చేస్తున్న వృత్తి వ్యాపార ఉద్యోగాదు లలో వ్యతిరేకత పై అధికారులతో చికాకులు. స్థాన చలనం. వ్యాపార నష్టములు. ఉద్యోగ మార్పిడికి మంచిదికాదు. జీవిత భాగస్వామి అనారోగ్యం కొనసాగును. వైవాహిక జీవన సుఖరాహిత్యత. చివరి వారంలో ఆకస్మిక ప్రమాదము జరుగు సూచన. మొత్తం మీద ఈ మాసంలో శారీరక శ్రమ పెరుగును.

**ఆగష్టు 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో సమస్యల ప్రభావం కొద్దిగా తగ్గును. సంతాన ప్రయత్నములకు అనుకూలమైన కాలం కాదు. దైవ ఆశీస్సులు అవసరం. కోర్టు వ్యవహారములలో అనుకూలత ప్రభుత్వ సంబంధ పెద్దల దర్శనం. బంధు సమగమన, వృత్తి వ్యాపారములలో సామాన్య ఫలితాలు. నూతన ఆలోచనలు అంత త్వరగా కార్య రూపం దాల్చవు. ప్రథమ వారంలో వాహన ప్రయాణాలలో జాగ్రత్త అవసరం. మాసాంతంలో శిరోబాధ.

**సెప్టెంబర్ 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో గౌరవ హాని, ఆకస్మిక నష్టములు. నూతన కార్యములందు పరాజయం. కొద్దిపాటి ఆపదలు. ద్వితీయవారంలో కారణరహితంగా గొడవలు, కలహములు. మిత్రులే శత్రురువులగును. నాలుగవ వారంలో వివాహ ప్రయత్నము లకు శుభం. ఆశించిన ధనం అందదు. ఈనెలలో 7,9,13 తేదీలు మంచివికావు.

**అక్టోబరు 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసం మంచి ఫలితాలను కలిగించును. ఆగిన కార్యములందు జయం. తలచిన పనులు సకాలంలో పూర్తి. ధనాదాయం బాగుండును. ప్రముఖులతో పరిచయాలు. సమాజహితమైన పనులు. ఈ నెలలో 15 నుండి 25వ తేదీ మధ్య ఉద్యోగ ప్రయత్నాలకు అనుకూలం. పై అధికారుల సహకారం. వృత్తి వ్యాపారములలో చక్కటి ధనప్రాప్తి. స్త్రీ సంతానం వలన సౌఖ్యం.

**నవంబర్ 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో నూతన బాధ్యతలు. గౌరవ ప్రధమైన జీవనం. ఆరోగ్యం సహకరించును. వృత్తి వ్యాపారాదులలో మంచి లాభములు. పట్టుదలకు పోవడం వలన నష్టములు. ఉద్యోగ జీవనంలో ఆకస్మిక అనుకూలమైన మార్పులు. నూతనంగా ఏర్పడిన కుటుంబ బాధ్యతల వలన మానసిక ఆలోచనలు అధికం. ఆదాయం సామాన్యం. ఈ మాసంలో 1,5,19,26 తేదీలలో ప్రయాణములు మంచివికావు.

**డిశెంబర్ 2017 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో ఉద్యోగ జీవనంలో ఆందోళన కలిగించు వాతావరణం. ఆకస్మిక వివాదాలు. ధనాదాయం తగ్గును. బంధువర్గం వలన ఒత్తిడులు. కోరిన సహకారం లభించదు. స్త్రీలకు మాస మధ్యమంలో శస్త్ర చికిత్స సూచన. తృతీయ వారం నుండి అనేక చికాకులు. గృహ సంబంధమైన విషయాలలో వ్యయం అధికం. ఒక పర్యాయం శనికి శాంతి జపములు జరిపించుకొనిన మంచిది.

**జనవరి 2018 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో మిశ్రమ ఫలితాలు. సొంత మనుష్యులతో విరోధములు. గృహంలో అనవసర ఖర్చులు కొనసాగును. వ్యవహార


**All rights reserved with www.oursubhakaryam.com**

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com

చిక్కులు. ప్రయత్నాలలో ఆటంకములు. ప్రయాసతో కూడిన ప్రయాణములు. జూదం వలన నష్టం. 18వ తేదీ తదుపరి కొంత అనుకూలత. నూతన ఆదాయ మార్గములు. మాసాంతంలో వాహన సౌఖ్యం.

**ఫిబ్రవరి 2018 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో వేధింపులు, వ్యవహార నష్టములు. నూతన వ్యాపారములు ప్రారంభించుటకు, ఉద్యోగ జీవనంలో మార్పులకు మంచిది కాదు. వ్యయం అధికం. కాలికి సంబంధించిన సమస్యలు. అనారోగ్యము వలన ధన వ్యయం. పితృవర్గీయులకు మంచిది కాదు. ఈనెలలో 11 నుండి 16 వరకూ మంచి రోజులు కావు.

**మార్చి 2018 ధనుర్‌రాశి ఫలితాలు:**

ఈ మాసంలో శరీర ఆరోగ్య సంబంధ విషయాలలో అనుకూలత ఏర్పడును. శత్రుత్వములు తొలగును. మానశిక శాంతి. వృత్తిలో ప్రోత్సాహకర వాతావరణం. ద్వితీయ వారం, తృతీయ వారములలో చక్కటి పురోగతి. కోర్టు తీర్పులు అనుకూలం. నాలుగవవారం నుండి చేపట్టిన కార్యములందు స్తబ్దత శ్రమ అధికం. ప్రయత్న పూర్వక విజయాలు.

శుభం


All rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com